క్లుప్తంగా

ఇంటింటికీ సీపీఐ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



కామారెడ్డి టౌన్: ఇంటింట సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కామారెడ్డి జిల్లా సీపీఐ కార్యదర్శి ఎల్.దశరత్, సహాయ కార్యదర్శి బాల్‌రాజు, జిల్లా ఇంచార్జి పశ్యపద్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

రెడ్డి ఆత్మీయ సభ..



భిక్కనూరు: కామారెడ్డిలో 8న నిర్వహించనున్న రెడ్డి ఆత్మీయ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం నేతలు పెద్దమల్లారెడ్డిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, సతీషరెడ్డి, మల్లారెడ్డి, భాపురెడ్డి, రమేషరెడ్డి, నర్సింహారెడ్డి, సురేషరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులకు భయపడం



గాంధారి: అధికారాన్ని అడ్డుపెట్టుకొని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా తమను అరెస్టు చేయడం సరికాదని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నేతలు ఓటమి భయం పట్టుకుందని, అందుకే అనవసరంగా అరెస్టు చేయిస్తున్నారని ఆరోపించారు. శ్రీకాంత్, కమ్మరి సాయిలు, రమేష్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

తండాలో ఉచిత వైద్య శిబిరం



రాజంపేట: మండలంలోని శేర్‌శంకర్ తండాలో వైఎస్సార్‌టీపీ నాయకురాలు జమునా రాథోడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తండాలోని 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకట్‌రాథోడ్, ఎంపీటీసీ రాజు, నాయకులు బాస్కర్, పోమ్యానాయక్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులు పునః ప్రారంభం



లింగంపేట: మండలంలోని పొల్కంపేట శివారులోని పెద్దవాగుపై ఆగిపోయిన పనులను ఆదివా రం తిరిగి ప్రారంభించారు. పొల్కంపేట గ్రామం నుంచి సజ్జన్‌పల్లి మీదుగా ఎల్లారెడ్డికి వెళ్లేందుకు బీటీ రోడ్డు వేశారు. పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణం పనులు గతంలో ప్రారంభించి గుత్తేదారు పనులు నిలిపివేసిన విషయం తెలిసిందే. సమస్యను సర్పంచ్ జాజాల సురేందర్ దృష్టికి పద్మ తదితరులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బ్రిడ్జి పూర్తయితే పలు గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించడంతో ఎమ్మెల్యే స్పందించి తిరిగి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మాచారెడ్డి : మండలంలోని అక్కాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన గుండెల్లి దుర్గయ్య కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గంప శశాంక్ తరపున ఆ పార్టీ నేతలు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు బాల్‌చంద్రం, బాబు, అజీజ్, రమేశ్, ఎల్లయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన పథకాలు దేశానికే ఆదర్శం

- కిసాన్ సర్కారు కోసమే బీఆర్‌ఎస్
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే

నిజాంసాగర్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింగ్‌రామ్‌పల్లి చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సేవలను దేశ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరకు కల్పించి ప్రభుత్వ పరంగా కొనుగోలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇందుకోసం కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంత రైతులు ఆబ్ కి బార్ కిసాన్ సర్కారు అన్న నినాదంతో దేశంలో కేసీఆర్ సేవలు ఎంతో అవసరమని గుర్తు చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 24 గంటల పాటు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు పునరుద్ధరించడంతో లక్షలాది ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వృథాగా పోతున్న గోదావరి జలాల మళ్లింపు కోసం రూ. 85 వేల కోట్లతో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మించారన్నారు. కాళేశ్వరం జలాలతో నిజాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారనుండటంతో మంజీరా నది జలాలతో నాగమడుగు ఎత్తిపోతల ద్వారా నాన్‌కమాండ్ ఏరియాలోని 40 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబీమా, రైతుబంధు, దళిత బంధు వంటి పథకాలు బీఆర్‌ఎస్‌ని గెలిపిస్తాయని పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, బీఆర్‌ఎస్ నాయకులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, గైని, విఠల్, మనోహర్, వాజిద్ అలీ, నర్సింహారెడ్డి, రమేష్‌గౌడ్, మోహన్ రెడ్డి, ఆనంద్‌కుమార్,అంజయ్య, కాంత్‌రెడ్డి, హైమద్ ఉస్సేన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ద్విచక్రవాహనాలపై ర్యాలీగా బీఆర్‌ఎస్ నేతలు

రూ. 7.23 కోట్లతో బీటీ రోడ్డు పనులు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

సదాశివనగర్: బాన్సువాడ నుంచి రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయి వరకు రూ. 7.23 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులకు మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో ఆదివారం రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఎంపీ బీబీ పాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు, సర్పంచ్ మడిపెద్ది కవిత ఆనంద్, ఎంపీటీసీ సుజాత బాపురెడ్డి, విండో చైర్మన్ గంగాధర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జవాన్ జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు



గెలుపొందిన జట్టుకు కప్పును అందజేస్తున్న ఎస్సై

తాడ్వాయి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం తాడ్వాయికి చెందిన ఆర్మీ జవాన్ కీర్తి శేషులు జౌడి రవీందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక యువకులు క్రికెట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్మీ జవాన్ జౌడి రవీందర్‌రెడ్డి మృతి చెందడం బాధకరమని, ఆయన జ్ఞాపకార్థంగా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఆర్మీ జవాన్ ఆశయాలకు అనుగుణంగా నిరుద్యోగ యువకులు దేశ రక్షణ దళంలో ఉద్యోగాలు సాధించాలని కోరారు. అనంతరం గెలుపొందిన వారికి కప్, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవులు, వైస్ ఎంపీపీ ముదాం నర్సిములు, స్థానికులు స్వామిరెడ్డి, జౌడి మహేందర్‌రెడ్డి, రఘురెడ్డి పాల్గొన్నారు.

అణగారిన వర్గాల రాజ్యమే లక్ష్యం



పాదయాత్రలో పాల్గొన్న దళిత శక్తి ప్రోగ్రాం నేతలు

బీబీపేట: రాష్ట్రంలో అణగారిన వర్గాల రాజ్యమే లక్ష్యంగా విశారదన్ మహరాజ్ స్వరాజ్య పాదయాత్ర కొనసాగుతుందని దళిత శక్తి ప్రోగ్రాం మండల అధ్యక్షుడు రాజలింగం అన్నారు. పాదయాత్ర పది వేల కిమీ పూర్తి కావస్తున్న సందర్భంగా మండలంలోని మల్కాపూర్, తుజాల్‌పూర్ మీదుగా బీబీపేట వరకు సంఘీబావ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారే రాజ్యాన్ని పరిపాలించాలని అప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. కార్యక్రమంలో దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షుడు అరవింద్, సభ్యులు శ్రీనివాస్, లక్ష్మణ్, మురళి, గణేష్, దశరథ్, రాజు, నరేందర్, విష్ణు, నరేష్, రాజేందర్, రంజిత్, లింగం పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



ఎల్లారెడ్డి/పెద్దకొడప్‌గల్ /భిక్కనూరు /సదాశివనగర్: సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎల్లారెడ్డి ఎంఈవో వెంకటేశం ఆదివారం తెలిపారు. మండలంలో 737 మంది పరీక్షలు రాస్తారని ఆయన వెల్లడించారు. పెద్దకొడప్‌గల్ మండలంలో 204 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పరీక్షల నిర్వహణాధికారి హరిసింగ్ వెల్లడించారు. భిక్కనూరు మండలంలోని నాలుగు కేంద్రాల్లో 645 మంది పరీక్షలు రాయనున్నారు. సదాశివనగర్ మండలంలో పరీక్షలు రాయనున్న 557 మంది విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో యోసెఫ్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

కామారెడ్డి అర్బన్: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి అన్నారు. జిల్లా సంఘం అధ్యక్షుడు నిట్టు విఠల్ రావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నిట్టు జాహ్నవి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు సమాజానికి అందిస్తున్న సేవలను అభినందించారు. సమావేశంలో సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షుడు విశ్వనాథం, జిల్లా ప్రతినిధులు గంగాగౌడ్, ఉపేందర్, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సీనియర్ సిటిజన్స్‌కు ఆరోగ్య పరీక్షలు

కామారెడ్డి అర్బన్: పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ సిటిజన్స్ జిల్లా ఫోరం భవనంలో ఉచితంగా రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో యోగా గురువు కాసర్ల రామచంద్రం, ప్రతినిధులు మోహన్ రెడ్డి, గంగారెడ్డి, నర్సింలు, రమేష్, గురుచరణ్, రాజలింగం పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పొద్దుతిరుగుడు కొనుగోలు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్: పొద్దుతిరుగుడు పంటను రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎమ్మెల్యే హన్మంత్ సింధే సూచించారు. మద్నూర్ మార్కెట్ కమిటీ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే క్వింటాల్‌కు రూ. 6,400 మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేశ్, విండో చైర్మెన్ శీనుపటేల్, ఉప సర్పంచ్ విఠల్, నాయకులు పాకాల విజయ్, హన్మండ్లు, నాగేశ్, సుభాష్, సొసైటీ కార్యదర్శి బాబురావ్ పాల్గొన్నారు.

త్రిలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



త్రిలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఎస్పీ ఆదిత్య మిశ్రా

నాగిరెడ్డిపేట: మండలంలోని తాండూర్ గ్రామంలో ఉన్న శ్రీ త్రిలింగేశ్వరాలయంలో ఆదివారం హైదరాబాద్‌కు చెందిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఎస్పీ ఆదిత్యమిశ్రా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డీఎస్పీ పీకే రావత్, ఇన్‌స్పెక్టర్ సూరజ్, ఆలయకమిటీ అధ్యక్షుడు దత్తు, ఉపాధ్యక్షుడు సంగయ్య పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన అంగన్‌వాడీ టీచర్లు..

స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని అంగన్‌వాడీ టీచర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రికి జాతీయ స్థాయి అవార్డు రావడానికి అంగన్‌వాడీ టీచర్ల కృషి ఎంతో ఉందన్నారు. బాన్సువాడలో అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ టీచర్లు మహదేవి, వజ్రా, పుష్ప, విజయ, సవిత, తయ్యాబాను ఉన్నారు.

ఆధ్యాత్మికం

■ హనుమాన్ జయంతి వేడుకల కరపత్రాల ఆవిష్కరణ

బాన్సువాడ : పట్టణంలోని పెద్ద హనుమాన్ ఆలయంలో ఈ నెల 6న నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నార్ల ఉదయ్, గంప బాలకృష్ణ, నార్ల రత్నకుమార్, నార్ల రవీందర్, తుప్తి నాగరాజు, శంకర్, అనీల్, లక్ష్మణ్, మహేష్, ఆకాష్‌శర్మ పాల్గొన్నారు.

■ ఘనంగా గరుడ సేవ

రామారెడ్డి: మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి , రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం గరుడ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉస్కె సాయిలు, ఆలయ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

సాహిత్యం లేని జీవితం ఊహించడం కష్టం



మాట్లాడుతున్న తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్

కామారెడ్డి అర్బన్: ఓదార్పు, పోరాట పటిమ అలవర్చుకోవాలనే వారికి కవిత్వాలు ఉపయోగపడతాయని తెలంగాణ రచయితల వేదిక (తెరవే) జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ అన్నారు. తెరవే ఆధ్వర్యంలో ఆదివారం కామారెడ్డి కర్షక్ బీఎడ్ కళాశాలలో కవిత్వం- సామాజిక ప్రయోజనం' అనే అంశంపై సాహితీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని నిశితంగా పరిశీలించి కవులు తన కలాన్ని ముందుకు నడిపించాలన్నారు. సాహిత్యం లేని జీవితాన్ని ఊహించడం కష్టం అన్నారు. నిత్య జీవితంలోని అనుభవాలే కవిత వస్తువుగా ఉండాలన్నారు. సమావేశంలో తెరవే ప్రతినిధులు నాగభూషణం, తిరుపతి రావు, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్‌కు నివాళి



కలెక్టరేట్‌లో సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు, పోలీసులు

సాక్షి, నెట్‌వర్క్: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కామారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమశాఖ అధికారి శ్రీనివాస్, దోమకొండ జెడ్పీటీసీ తిరుమల్ గౌడ్, కామారెడ్డి మాజీ జెడ్పీటీసీ గోపీగౌడ్, గౌడ సంఘం నేతలు హరికిషన్ గౌడ్, గోపిగౌడ్, సాయగౌడ్, స్వామిగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శివరాములు, నాయకులు మహేష్, మోహనచారి, అంజయ్య, జంగం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఎర్రాపహాడ్‌లో గౌడ సంఘం నాయకులు..



కామారెడ్డిలో బీటీఏ ఆధ్వర్యంలో..

హోరాహోరీగా..



కుర్తిలో తలపడుతున్న మల్లయోధులు

బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్‌లో ఆదివారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. చిన్నపిల్లల కుస్తీ మొదలుకుని మహారాష్ట కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు తమ ప్రతిభను చాటి వెండికడియాలు, నగదు బహుమతులు అందుకున్నారు. సర్పంచ్ సుభాష్, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అక్బర్, నాయకులు బాల్‌సింగ్, సంజీవ్‌పాల్గొన్నారు.

అలరించిన కుస్తీ పోటీలు

పిట్లం: మండలంలోని చిన్నకొడప్‌గల్, కుర్తి గ్రామాల్లో నిర్వహించిన కుస్తీ పోటీలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. విజేతగా నిలిచిన వారికి బహుమతి అందజేశారు.

లింగంపేట: మండలంలోని భవానిపేట గ్రామంలో టెంకాయ కుస్తీ నుంచి వెండి కడెం కుస్తీ వరకు పోటీలు నిర్వహించారు. సర్పంచ్ నర్సమ్మ, ఎంపీటీసీ సురెందర్, మహెందర్ పాల్గొన్నారు.

నిజాంసాగర్: మండలంలోని సింగితం గ్రామంలో కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. పోటీల్లో గెలుపొందిన మల్లయోధులకు నిర్వాహకులు నగదు బహుమతి అందజేశారు.

కార్యవర్గం..

■ పెరిక సంఘం కార్యవర్గం ఎన్నిక



కామారెడ్డి టౌన్: పురగిరి క్షత్రియ పెరిక సంఘం కామారెడ్డి పట్టణ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బండారి శ్రీనివాస్, కోశాధికారిగా పోతరాజు బసవలింగం, సహ కోశాధికారిగా బండి రాజు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పోతరాజు రమేష్, భూసాని భరత్ కుమార్, సహాయ కార్యదర్శిగా కొక్కు గంగరాజు, ప్రచార కార్యదర్శిగా నరెడ్ల లింగంను ఎన్నుకున్నారు.

■ ముదిరాజ్ గ్రామ కమిటీ ఎన్నిక

లింగంపేట: మండలంలోని పొల్కంపేట ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా బోల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు బైండ్ల మనోజ్, కోశాధికారి కిషన్‌ప్రసాద్, కార్యదర్శి సాయిరాం, సలహాదారులు నీల కిష్టయ్య, కొరబోయిన పాపయ్య, మాటూరి కేశవ్, సిద్దిరాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రెడ్డి సంఘం..

సదాశివనగర్: మండలంలోని పద్మాజివాడి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మామిడి సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాటిపల్లి రాజిరెడ్డి, కోశాధికారిగా యాల్ల రాజిరెడ్డి, సాయిరెడ్డి, శ్రావణ్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

■ రామాలయ అభివృద్ధి కమిటీ..



నస్రుల్లాబాద్: మండల కేంద్రమైన నస్రుల్లాబాద్‌లోని రామాలయం అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎన్నికైన రామకృష్ణ మాట్లాడుతూ ఆలయంలో 36 అడుగుల హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. సర్పంచ్ అరిగె సాయిలు, రవి, లక్ష్మినారాయణగౌడ్, మైశా గౌడ్, ఇల్లెందుల సాయాగౌడ్, శివ ప్రసాద్, ప్రమోద్, సాయాగౌడ్, బాలమల్లు గౌడ్ పాల్గొన్నారు.

వరి కోతలు ప్రారంభం



యంత్రంతో చేపడుతున్న వరి కోతలు

నిజాంసాగర్: మండలంలోని నర్సింగ్‌రామ్‌పల్లి, మంగ్లూర్ గ్రామాల్లో యాసంగిలో సాగు చేసిన రైతులు వరి కోతలు ప్రారంభించారు. పంట తెగుళ్ల బారిన పడటంతో ముందస్తుగా నూర్పిడి పనులు చేపట్టారు. ఈ సారి దిగుబడి బాగా తగ్గిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తం

ఇద్దరిపై కేసు నమోదు

ఎల్లారెడ్డిరూరల్: మద్యం సేవించి వాహనాలను నడిపిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. ఎల్లారెడ్డిలో ఆదివారం నిర్వహించిన వాహనాల తనిఖీలో వారు పట్టుబడ్డారని పేర్కొన్నారు.

న్యాయం చేయాలని రైతుల వినతి

మద్నూర్: పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలని పలువురు రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయశాఖ ఏఈవోల తప్పిదాల వల్ల పొద్దుతిరుగుడు పంటకు బదులుగా శనగ, కంది పంటలు వేసినట్లు నమోదు చేయడంతో ప్రభుత్వ కేంద్రాల్లో పంటను విక్రయించుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నిజాంసాగర్: మండలంలోని మంగ్లూర్, నర్సింగ్‌రామ్‌పల్లి గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, నాయకులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, గైని విఠల్, వాజిద్ అలీ, నర్సింహారెడ్డి, మనోహర్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.